# <u>పత్రికా ప్రకటన</u>

తేది: 18-01-2017.

# <u>ప్రజా భద్రతా చర్యలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షణా చర్యల్లో భాగంగా చెడునడత కలిగిన వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై, వాహనాల తనిఖీలు మరియు కార్డన్ & సెర్చ్‌లను ది.18.01.2017న టూటౌన్, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిల్లో పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో నిర్వహించడం జరిగింది.

తద్వారా సంఘ వ్యతిరేక శక్తులు మరియు అసాంఘిక శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం జరుగుతోంది. ప్రజలు ఈ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిచాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలియజేసి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి శాంతి భద్రతలు, ప్రజల భద్రతను మరింత పెంపొందిస్తామని తెలియజేస్తున్నాము.

ఈ రోజు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వైయస్ఆర్ కాలనీలో కార్డన్ & సెర్చ్‌తో పాటు నగరంలో వివిధ ప్రదేశాల్లో వాహనాల తనిఖీలను నిర్వహించి మొత్తం 15 మందిని అనుమానితులను అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది.

అదేక్రమంలో విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిదిలోని రాణిగారి తోటనందు అనుమానితుల గురించి విచారించడంతో పాటు వాహనాల తనిఖీలను నిర్వహించడం జరిగింది.

శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజలు కొంత అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది. కావున చైతన్యవంతులైన విజయవాడ నగర ప్రజలు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను అవగాహనతో గ్రహించి సహకరించగలరని కోరుతున్నాము.

--xx--